# అట్లాంటాలో వినాయకచవితి

వల్లూరుపల్లి లక్ష్మి

సాయంత్రం ఐదూ, ఆరు మధ్య. పాప ఉమను ఎత్తుకొని బయటి వరండాలోకి వచ్చాను. రోజంతా లోపలే వుంటే ఉమకి మహా బోర్. తలుపులు తీసి బైటికి వెళ్దాం అన్న భావం వెలిబుచ్చుతుంది. ఔటింగ్ మహా యిష్టం. ఎదురుగా పార్కింగ్ లాట్‌లో కార్లు ఆపి, ఆఫీసుల నుండి తిరిగి వస్తున్నవారు యిళ్ళల్లోకి వెళుతూ కనిపిస్తున్నారు. కొన్ని వందల ఎపార్ట్‌మెంట్ల సముదాయం వున్న ఆవరణ అది. పగలంతా దాదాపు నిర్మానుష్యంగా వుంటుంది. సాయంత్రం అవుతూనే సందడి ప్రారంభమౌతుంది.



ప్రక్కనే ఎవరో వెళ్తుంటే 'హాయ్' అంటూ చెయ్యి చాపింది ఉమ. తిరిగి చూశాను. 'హాయ్' అంటూ పైన అపార్ట్‌మెంట్ మెట్లపైకి వెళ్తున్న ఒక అమెరికన్ ఉమకి షేక్‌హాండిచ్చి నవ్వుతూ వెళ్ళిపోయాడు.

మావాళ్ళ కారు వచ్చి ఆగింది. అమ్మాయి దిగింది ముందు. 'హాయ్ ఉమా?' అంటూ పలకరించింది చెయ్యి వూపుతూ.

ఉమ నవ్వుతూనే వాళ్ళ నాన్నకోసం చూసి ఆయన కార్లోంచి దిగగానే ఒకటే తుళ్ళింతలు మొదలుపెట్టింది. నా దగ్గర ఆగలేదు. అమ్మ దగ్గరవగానే తనకో ముద్దిచ్చి నాన్నమీదికి దూకింది. ''ఇది నాన్న బిడ్డరా! చూడు దాని వేషాలు!'' అన్నాను నవ్వుతూ.

రాత్రి భోజనాల దగ్గర మా అమ్మాయితో అన్నాను. 'రేపు వినాయకచవితి' అని.

'అలాగే' అమ్మా! అయితే గుడికి వెళ్దాం. రేపు గుళ్ళో పూజ ఎన్ని గంటలకు మొదలుపెడ్తారో కనుక్కోండి?' అంది మా అల్లుడితో.

ఉదయాన్నే కాఫీలు తాగి లంచ్‌బాక్స్‌లు రెడీ చేసుకుని అమ్మాయీ, అల్లుడూ వెళ్ళిపోయారు ఆఫీసులకి.

చిన్నారి ఉమ నిద్రపోతోంది మంచంమీద నా ప్రక్కన.

నిద్రలో నవ్వుకుంటోంది. అప్పుడే కొమ్మల చివరన రేకు విచ్చిన గులాబీలా అది అందమైన మందహాసం. అపురూపమైన అనుభూతి నాకు ఆ నవ్వు చూస్తుంటే.

ఉమ నిద్రలేచేదాకా నాకేమీ పని వుండదు.

ఇవ్వాళ పండగ కదా? ఇదే మనదేశంలో అయితే ప్రొద్దున్నే ఎంత హడావుడి! మరెన్నో పనులు!! ఇంటిముంధు రంగవల్లికలు, గుమ్మాలకు మామిడి తోరణాలు, పూల దండలు, వినాయకుడి మట్టి విగ్రహం, పత్రీ, పూలూ, పళ్ళూ తెచ్చుకోవటం, యింట్లో పనులు, దేవుని దగ్గర అలంకరణ, ఇంటిల్లిపాదీ స్నానాలు, కొత్తబట్టలు, కుడుములు, వుండ్రాళ్ళు, నైవేద్యాలు, వంటా వార్పూ, పిల్లల పుస్తకాలకు పసుపూ, కుంకుమా అద్ది పూజ దగ్గర పెట్టడం, పూజ, వినాయక వ్రత కల్పం... వచ్చేపోయే అతిథులు.. అబ్బ! ఎంత సంరంభం! మరెంత పండుగ వాతావరణం.

ఈ అమెరికాలో రోజూ వాకిలి శుభ్రంచేసే పనేమీ వుండదు. శని, ఆదివారాల్లోనే అన్ని పనులూ. ఇంట్లో కార్పెట్‌నంతా వాక్యూమ్ చేసుకోవటం, బాత్‌రూమ్‌లు క్లీన్ చేసుకోవటం, బయట లాన్ కట్ చేయటం, వారమంతా వాడిన బట్టలన్నీ వాషింగ్ మిషన్‌లో వేసి, ఆ తర్వాత డ్రయ్యర్‌లో వేసి, ఆ తర్వాత అన్నీ మడతలు పెట్టేసుకోవటం, వీలునుబట్టి నాలుగైదు రకాల కూరల్నీ, సాంబారునీ చేసుకుని ఫ్రిజ్‌లో పెట్టుకోవటం... యిలాంటివన్నీ శని, ఆదివారాల్లో చేసుకుంటారు, ఏ ఫంక్షన్ చేసుకోవాలన్నా, ఎవరైనా శని, ఆదివారాల్లో చేసుకోవలసిందే. వీక్‌డేస్‌లో చేసుకుందామన్నా ఫంక్షన్‌కి రావటానికి బంధుమిత్రులెవ్వరూ అందుబాటులో వుండరు.

మనదేశంలో వినాయక చవితి మొదటి పెద్ద పండుగ. ఘనంగా జరుపుకుంటారు అందరూ. ఇది మనదేశం కాదుకదా మన ఆచార వ్యవహారాలకు ప్రాముఖ్యతనివ్వటానికి. ఇది అమెరికా.



## అనకొండా దర్శకుడు రజనీ వీరాభిమాని!!!

దేశాన్నంతా వుర్రూతలూపుతున్న అనకొండ సినిమా దర్శకుడు డ్వైట్ లిటిల్ మన రజనీకాంత్ వీరాభిమాని అంటే నమ్ముతారా? అసలు వాళ్ళిద్దరూ కలిసి ఒక సినిమాలో పనిచేసారన్న విషయం మీకు తెలుసా? ఎనభైల్లో రజనీకాంత్ ఓ ఆంగ్ల సినిమాలో నటించిన విషయం ఇప్పటి పిల్ల తరానికి తెలీదు. టెన్నిస్ వీరుడు విజయ్ అమృత్‌రాజ్ ఆ సినిమా తీశాడు. సినిమా పేరు 'బ్లడ్‌స్టోన్'. కొందరు ఆనాటి చోటామోటా ఆంగ్ల తారలతో మన గుల్షన్ గ్రోవర్‌ను విలన్‌గా పెట్టి తీసారా సినిమా. ఆ సినిమా షూటింగ్ మేజర్ పార్టంతా బెంగుళూరులో జరిగింది. ఇళయరాజా సంగీతం. సినిమా బాగా పోలేదు. ఆనాటి ఆ బ్లడ్‌స్టోన్ సినిమాకు ఈ డ్వైటే దర్శకుడు. కాపోతే ఆ రోజుల్లో అతను చాలా క్వైట్. ఎవరికీ తెలీదు అతని వివరం. ఇప్పుడేమో అనకొండా....

చిన్నారి ఉమ నిద్రపోతూనే వుంది. నేను కిటికీ దగ్గర నిలబడి బయటకు చూశాను. వెలుగు రేఖలు విచ్చుకుంటున్నాయి. అప్పటికే పార్కింగ్ ప్లేస్‌లో కార్లన్నీ దాదాపు వెళ్ళిపోయాయి. అంతటా చిత్రమైన నిశ్శబ్దం. ఇంటిముందున్న చెట్లమీద మధ్య మధ్య వినిపించే పక్షుల కువకువలు.

అంతటా నిశ్శబ్ద సంగీతం.

స్నానంచేసి వచ్చి కాస్సేపు భగవద్గీత చదువుకున్నాను. ఇంతలో ఫోన్ రింగయ్యింది. మా అమ్మాయి చేసింది.

''అమ్మా వెంకటేశ్వరస్వామి గుడికి ఫోన్ చేసి వివరాలు కనుక్కున్నాం. ఇవాళ సాయంత్రం నాలుగున్నరకి పూజ మొదలుపెడతారట. 'ఆ టైముకి రండి. ప్రతిఒక్క ఫామిలీ పూజ చేసుకునేట్లు ఏర్పాట్లు చేస్తున్నాం' అని చెప్పారు గుడి ఆఫీసువాళ్ళు. సరే. వుంటా. మళ్ళీ సాయంత్రం చేస్తాలే. ఉమ ఏం చేస్తోందీ? లేచిందా?'' అని అడిగింది.

ఉమ కళ్ళు విప్పి చూస్తోంది. 'మీ అమ్మతో మాట్లాడు' అని చెవి దగ్గర ఫోన్ పెట్టాను. అమ్మ గొంతు వినగానే తన కళ్ళల్లో మెరుపు. ఫోన్ పట్టుకుని గారాలుపోతోంది. తర్వాత ఫోన్ మంచంమీద పడేసింది.

'రా! బంగారు తల్లీ! రా! పాలు తాగుదువుగాని' అంటూ ఉమను ఎత్తుకున్నాను. డైపర్ మార్చాను. పాల సీసా రెడీచేసి పాలు తాగించాను. క్రింద కార్పెట్ మీద కూర్చోబెట్టి తన బొమ్మలు కొన్ని తీసి ముందుపెట్టాను. తను ఆటల్లో పడింది.

ఉమకి యింకా నడక బాగా రాలేదు. స్పీడుగా పాకుతుంది కాని నడక ఒక్కొక్క అడుగే భయం భయంగా వేస్తుంది. ఈ వారంలో ఉమకి అడుగుకి అరిసెలు చెయ్యాలని అనుకుంటున్నాం. ఉమ చాలా చురుకైనది. ఉయ్యాల అంచులు పట్టుకొని లేచి నిలబడుతోంటే యిక పనికిరాదని వుయ్యాల తీసేశాం. బెడ్‌మీదెక్కి క్రిందికి భయం లేకుండా డైవ్ చేస్తోందీమధ్య. క్రింద కార్పెట్ కాబట్టి దెబ్బ తగలదుకాని లేకపోతే చాలా భయం. ఈ పిల్లను పట్టుకోవటం ఒక్కోసారి చాలా కష్టం. డైవ్ చేసినప్పుడు దెబ్బ తగలకుండా మంచం చుట్టూ దిళ్ళు పెడతాం. ఆర్నెల్ల దాకా యీ పిల్లను పెంచటం అంత కష్టం అనిపించలేదు. కాని అమ్మో! ఇప్పుడు చాలా గడుసుదనం నేర్చింది.

యధావిధిగా ఆరోజు కార్యక్రమాలు జరిగిపోయాయి. ఉమను టబ్‌లో కూర్చోబెట్టి స్నానం చేయించటం, ఫ్రిజ్‌లోంచి తీసి తన ఫుడ్ తినిపించటం... నిద్రపుచ్చటం అన్నీ జరిగిపోయినై. నేను టైముకి కాస్త తిని టి.వి. ముందు కూర్చున్నాను.

మళ్ళీ ఫోన్ మ్రోగింది. అవతల విశాల.

''ఆంటీ! యివ్వాళ వినాయక చవితి కదా? గుడికి వెళ్తున్నారట కదా? ఆఫీసుకి ఫోన్ చేస్తే కుమార్‌గారు చెప్పారట మావారికి. మేమూ వస్తాం. అందరం కలిసి వెళ్దాం'' అంది. 'అలాగే' అన్నాను.

విశాల భర్త జోసెఫ్‌కి బ్యాంకులో ఉద్యోగం. ఈమధ్యే ఇండియా నుండి వచ్చారు. మతాంతర ప్రేమ వివాహం. జోసెఫ్ మంచివాడు. స్నేహపాత్రుడు. ప్రతి శనివారం సాయంత్రం వచ్చి కాసేపు కాలక్షేపం చేసి వెళ్ళేవారు యిద్దరూ.

కొత్తగా పెళ్ళయిన తరువాత వచ్చారు వాళ్ళు. మాకు పరిచయం అయ్యారు. జోసెఫ్ తరచు క్యాంపులకి కాలిఫోర్నియా, శాన్‌ఫ్రాన్సిస్కో వెళ్ళాల్సి వచ్చేది. ఆ టైములో మా యింటికి వచ్చేది విశాల. ఉమతో ఆడుకుంటూ వుండేది. ఉమను తాను ఎత్తుకుంటే యిద్దరం కలిసి వాకింగ్‌కి వెళ్ళివచ్చేవాళ్ళం.

శ్రావణ శుక్రవారం వస్తోంది అనగానే మా అమ్మాయీ, విశాలా వరలక్ష్మి వ్రతం చేసుకుందామనుకున్నారు. ఎవరికి వీలైన సంభారాలు వాళ్ళు తెచ్చారు. నేను ఒకరోజు గారెలు, మరోరోజు పూర్ణాలు చేసి ఫ్రీజర్‌లో పెట్టాను. శుక్రవారం పొద్దున్న పులిహోర పాయసం చేశాను.

ఆరోజు ఆఫీసుల నుండి త్వరగా వచ్చేశారు. అందరం అవసరమైనవన్నీ సర్దుకొని వెంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళాం. అందరికీ వ్యక్తిగత పూజకి



## క్లియో ఆరాటం

కొత్త పిల్లల్లో క్లియో ఐసాక్స్‌కు పాపం ఇంకా బోణీ కాలేదు. తనతోపాటు వచ్చిన యానా గుప్తా, నెగార్‌ఖాన్ ఐటం నెంబర్స్‌తో బాగా పాపులర్ ఆయ్యారు. తను మాత్రం నిర్మాతల దృష్టిలో ఇంకా పడలేదు. రక్త్ సినిమా అమృతా ఆరోరాకు మంచి గుర్తింపు ఇచ్చింది. దానితో క్లియో ఇప్పుడు ఆ సినిమా ఫైనాన్సర్ , లిక్కర్ వ్యాపారి విజయ్ మాల్యా చుట్టూతా తిరుగుతోంది. అతనిప్పుడు పరంపరగా సినిమాలకు ఫైనాన్స్ చేస్తున్నాడు. ఏదో ఒక సినిమాలో చాన్స్ ఇవ్వకపోతాడా అన్నది ఈ పిల్ల ఆశ. కొత్తగా వస్తున్న వాళ్లు ఇవాళ చాలా వేగంగా దూసుకుపోతున్నారు. కానీ క్లియో ఎందుకో ఇంకా అందుకోలేదు. ఎందుకంటారు?....

ఏర్పాటు చేశారు. ముఖ్య పూజారిగారు ఎత్తైన వేదిక మీద కూర్చుని పూజాదికాలు నిర్వహిస్తూ అందరిచేతా శాస్త్రోక్తంగా శుక్రవారం నోము నోయించారు. వరలక్ష్మీపూజ వైభవంగా చేయించారు.

మా అమ్మాయి, విశాలా వాయనాలు యిచ్చి పుచ్చుకున్నారు. అంతా సక్రమంగా, యధావిధిగా జరిగిపోయింది. అందరూ కలిసి చేసుకోవడంతో ఆరోజు పండక్కి గొప్ప కళవచ్చింది. ఎవరికి తోచిన విరాళం డాలర్ల రూపంలో ఆఫీసులో యిచ్చి, కానుకలు హుండీలో వేసి, సంతృప్తిగా గృహోన్ముఖులమయ్యాము.

ఈసారి వినాయక చవితిక్కూడా అలాగే గుడికి అందరం వెళ్తున్నాం.

మూడవుతుండగా ఉమ నిద్రలేచింది. తన పనులు చూసి స్ట్రోలర్‌లో కూర్చోబెట్టి లోపల గదుల్లోనే త్రిప్పాను. ఇంతింత కళ్ళు చేసుకుని యింకా తిప్పు అన్నట్లు చూస్తుంది. తన చేష్టలకు నాకు నవ్వు వస్తూంటుంది.

టివిలో 'జప్రా' ప్రోగ్రాం వస్తోంది. మొసళ్ళ వేటగాడుతో ఇంటర్వ్యూ వస్తోంది. అతడు నిజంగా మొసలితోనే వచ్చాడు ప్రోగ్రాంకి. వాళ్ళావిడ ఓ మొసలి పిల్లను ఎత్తుకొని వచ్చింది. వాళ్ళమ్మాయి పాముని మెళ్ళో వేసుకుని వచ్చింది. 'అమ్మ బాబోయ్! వేటగాళ్ళ కుటుంబం అని నిరూపించుకున్నారు' అనుకున్నాను.

ఇంతలో ఫోన్ వచ్చింది. మా అమ్మాయి మాట్లాడింది. 'బయల్దేరుతున్నాము. రెడీగా వుండమ'ని. విశాల కూడా బయలుదేరుతున్నామని ఫోన్ చేసింది.

గబగబా ఉమని రెడీ చేశాను. పట్టులంగా చూసుకొని నవ్వుకుంటోంది ఉమ. నేను రెడీ అయ్యేటప్పటికి మావాళ్ళు, విశాలా వాళ్ళూ వచ్చేశారు.

అట్లాంటా పెద్ద సిటీ. ఆ టైములో ట్రాఫిక్ చాలా రద్దీగా వుంటుంది. వందలు, వేలు కార్లే కనబడతాయి. గుడికి చేరుకోవటానికి అరగంట పైగానే పట్టింది. అప్పటికే క్రింద పార్కింగ్ ఆవరణ అంతా కార్లతో నిండిపోయి వుంది.

అట్లాంటా ఎయిర్‌పోర్టుకి దగ్గర్లో వుంటుంది శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం. ప్రశాంతమైన పరిసరాలు. పై అంతస్థులో గుడి. క్రింద భోజన శాల, ఆఫీసు గదులు, వంట గది, రెస్ట్ రూమ్స్ వగైరా వుంటాయి.

విద్యుద్దీప కాంతులతో ధగధగలాడిపోతోంది గుడి. అప్పటికే విఘ్నేశ్వర పూజ ప్రారంభమైంది. ఏర్పాట్లు చాలా ఘనంగా వైభవంగా చేశారు. మన తిరుపతిలోలాగా కాకపోయినా వెంకటేశ్వరస్వామికి యిక్కడా నిత్యకల్యాణం పచ్చతోరణమే. అంగరంగ వైభోగమే.

ముఖ్య పూజారిగారు ఎత్తుగా అమర్చబడ్డ వేదిక మీద కూర్చుని పూజ చేస్తున్నారు. వారి ముందు మైకు వుంది. వినాయకుని పటం, పత్రి, ఫలం, పుష్పం, తోయం, దీపం సమస్తం అమర్చి ఎవరికి వాళ్ళు వ్యక్తిగతంగా పూజ చేసుకునేట్లు ఆ ఆవరణలో ఒక ప్రక్కగా అమర్చారు. మరోప్రక్క అంతా తివాచీలు పరిచారు, వచ్చినవారు ఆసీనులవటానికి.

విఘ్నేశ్వరుని పూజ, వ్రతకథ అంతా బ్రహ్మాండంగా జరుగుతోంది. మనదేశంకాని దేశంలో మన వాతావరణం సృష్టించుకుని మన విఘ్నరాజైన వినాయకుణ్ణి సామూహికంగా కొలుచుకోవటం అక్కడ స్థిరపడ్డ తెలుగువారికీ, యితర రాష్ట్రాల వారికీ కలిగిన అదృష్టం, అవకాశం.

గంట తర్వాత పూజ పూర్తయి వినాయకునికి చవితి చంద్రుని చూసిన దోష నివారణార్థం శ్రీకృష్ణుని కథ వివరిస్తున్నారు పూజారిగారు. అంతా భక్తిమయ సన్నివేశం.

పూజ అంతా పూర్తి అయి అందరూ అక్షింతలు తలపై చల్లుకున్నాక విఘ్నేశునిపై భక్తిగీతాలు పాడటం మొదలుపెట్టారు కొందరు. ఈలోగా పూజారిగారు ప్రకటించారు. 'మద్రాసు నుండి తెలుగు కళాకారులు కొందరు వచ్చారనీ, వినాయకునిపై ఘంటసాల పాడిన పద్యాలు, పాటలు పాడి వినిపిస్తున్నారనీ, వారందరికీ అవకాశం యిస్తున్నామనీ..'

గుడి లోపలి భాగమంతా భక్తసందోహమే. కిటకిటలాడిపోతూ వుంది ఆ ఆవరణ అంతా. అయినా పిన్‌డ్రాప్ సైలెన్స్. సూది మొన పడ్డా వినిపించేంత నిశ్శబ్దం.

ఆ పాటలు, పద్యాలు భక్తిభావంతో నిండివుండి, అందర్నీ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

''అగజానన పద్మార్కం''తో మొదలై అనర్గళంగా సాగిపోయిందా సంగీత విభావరి.

''అంకముజేరి శైల తనయాస్తనదుగ్ధములానువేళ...'' అంటూ రాగయుక్తంగా ఘంటసాలే పాడుతున్నాడా అనిపించేటట్లు పాడుతున్న ఆ గాయకుల గళంలో నుండి రస గుళికల్లాంటి పద్యాలు, పాటలు, శ్లోకాలు జాలువారుతూ వుంటే మైమరిచిపోయారు శ్రోతలంతా దాదాపు రెండు గంటలు.

ముగింపుగా పూజారులందరూ కలిసి 'విఘ్నేశ్వర మహరాజుకీ జై!' అంటూ ఎలుగెత్తి నినదించారు. అందరి స్వరాలూ కలిశాయి.

'విఘ్నేశ్వర మహరాజుకీ జై' అంటూ. ★